# మా వూరి క్రిష్ణమ్మ

రాయప్రోలు హైమ



"రాళ్ళవాన బారినుంచి గోవులనీ, గోపాలురనీ రక్షించడానికి, కృష్ణుడు గోవర్ధనగిరి కొనగోట ఎత్తి వారికి ఆశ్రయం ఇచ్చాడు."' గోపాలురు అంటే అర్థం అయిందో లేదోనని వాడి మొహంలోకి చూశాను. ఏదో ఆలోచిస్తున్నాడు. తనలో తనే ఏదో అనుకుంటూ తల అటూ ఇటూ తిప్పుతూ నడుస్తున్నాడు.

"అయితే ఆ క్రిష్ణమ్మ బిగ్ రోబోట్." అయిడియా తట్టిన వాడల్లే కళ్ళు మిలమిల లాడించాడు.

"రాబర్టు కాదు నాన్నా గోపాలకృష్ణుడు- దేవకీ నందనుడు."

"రాబర్టు కాదు తాతా రోబోట్."

నా కేం అర్థం కాలేదు. "అంటే?" అన్నాను.

"అంటే- అదొక గొప్ప-పెద్ద...అంటే తాతా. అప్పుడు కనిష్క జంబోజెట్ సీలో పడిపోతే ఆ బ్లాక్ బాక్స్ సీ కింద సెర్చి చేసి పట్టుకుందే! అదీ...రోబోట్!"

ఇప్పుడర్థమయింది నాకు. వీడు కృష్ణుణ్ణి మర మనిషి అనుకుంటున్నాడు. "సకల మహిమాన్వితుడు. ఆయన్ని మరమనిషితో పోల్చకూడదు. తప్పు నాన్నా. అపరాధం- లెంప లేసుకో."

లెంపలు వేసుకోవడం ఏమిటో అర్థం కాలేదు మా తాతకి. నేను నిలబడి చేతిలో ఉన్న చెంబు వాడికి అందించి "ఇలా" అంటూ నా లెంపలు వాయించుకుని చూపించాను.

"ఎందుకు అలా కొట్టుకుంటావ్?" ఇంకా అర్థం కాలేదు వాడికి. "ఎందుకంటే మనం ఎదయినా తప్పు చేసినా తప్పు మాటాడినా ఆ పొరబాటుకి బాధ పడుతున్న గుర్తుగా."

"ఓహో! ఐసీ. మనం ఇప్పుడు ఏం తప్పు చేసేం?"

"తప్పు కాదూ మరి! అవతారపురుషుణ్ణి పట్టుకుని మరమనిషి అనడం. పైగా ఈ కలియుగంలో ఆ రోబోట్ అవీ వచ్చాయి కాని, కృష్ణావతారం ద్వాపరయుగంలోనిది. అప్పు డివేమీ లేవు."

"డోంట్ బ్లఫ్. తాతా. నా కన్నీ తెలును. ద్వాపరంలో క్రిష్ణుడికంటె ముందు త్రేటాయుగంలో రాముడు పుష్పక్ ఎక్కేడుగా. నాన్న చెప్పేడులే. ఏన్షియంట్ ఇండియాలో ప్లెంటీ ఆఫ్ సెన్స్ అండ్ టెక్నాలజీ."

గుడ్లప్పగించి చూస్తూ ఉండిపోయాను. నా చిన్ని మనమడి పెద్ద పరిజ్ఞానం ముందు నా పురాణజ్ఞానం తలొంచక తప్పదేమో!

"అది సెన్స్ అండ్ టెక్నాలజీ కాదు తాతా. ఆ రోజుల్లో దేవతలు దివ్యశక్తితోనూ మునులు తపశ్శక్తితోనూ గ్రహాంతర ప్రయాణాలు యథేచ్ఛగా చేసేవారు. మహిమలు చూపేవారు" అన్నాను.

అమెరికాలో పుట్టి అమెరికాలో పెరిగి భారతదేశంలో మొగటిసారిగా కాలు పెట్టిన ఈ గుంటడు భారతీయ పురాణాల్లోంచి విషయాలు ఉటంకించి చెప్తుంటే అబ్బురపడకుండా ఉండలేకపోయాను.

మరోపక్క నా కొడుకుమీద ఎనలేని గౌరవం పెరిగింది. పదిహేనేళ్ళక్రితం ఇంజినీరుగా అమెరికా వెళ్ళిపోయి, అక్కడి సిటిజన్‌షిప్ సంపాదించి, అక్కడి అమ్మాయినే పెళ్ళి చేసుకుని, తల్లి తండ్రులనీ, తల్లి దేశాన్నీ దాదాపు మర్చిపోయేడేమో అనుకుంటున్న నా కొడుకు, తన కొడుక్కి మాతృదేశపు ఘనత బాగానే చెబుతున్నాడన్న మాట! పిల్లణ్ణి బాగానే పెంచుతున్నాడు.

నాకు ఒక్కగానొక్క కొడుకు రఘురామశర్మ. నేను ఎలిమెంటరీ స్కూలు టీచరుగా తెలుగునాట పల్లెటూళ్ళంట బతికినా వాడిని మాత్రం శ్రద్ధగా చదివించాను. వాడు ఇంజినీరింగులో గోల్డుమెడల్ సంపాదించుకుని అమెరికా వెళ్ళిపోయాడు. వాడు వెళ్ళేటప్పు డనుకున్నాను.- పెళ్ళి చేసి పంపడం మంచిదేమోనని. కుదరలేదు. అటుతరవాత నాలుగేళ్ళదాకా ఉత్తరాల్లో రాస్తుండేవాడు. "మళ్ళీ యేడొస్తాన్లెండి అని" "పెళ్ళికి కంగారేమి" టంటూను. ఒక శుభ ముహూర్తాన "నా పెళ్ళై రెండేళ్ళయింది. కొడుకు తండ్రినికూడా అయ్యాను. మరిక పెళ్ళి చేస్తామంటూ ఉత్తరాలు రాయకండి. మనవడి ఫోటోలు పంపుతున్నాను. చూసుకోండి." అంటూ రాశాడు.

ఇంక చేసేదేముంది! ఊరుకున్నాం.

"మీ కోడలు ఇక్కడ పుట్టి పెరిగినదే అయినా తల్లితండ్రులు భారతదేశాన్నించి వచ్చినవారే. రీతూ (కోడలి)కి ఇండియన్ కల్చర్ అంటే మహా ఇష్టం. అవకాశం వచ్చినప్పుడు ముగ్గురం ఇండియా వస్తాంలెండి" అంటూ మళ్ళీ రాశాడు.

అక్కడి కదే ఆనందం. ఇండియా వస్తానంటున్నాడు. అదే చాలు. ఆనరికి నేను రిటైర్ అయిపోయాను. సొంత ఊరు. తాతలనాటి సొంత పెంకుటిల్లు. స్వగ్రామంలో గాలీ, నీరూ...కాలవనీటి స్నానం. రామాలయం దగ్గర రావిచెట్టు కింద సమావేశాలూ- ఎలాగో ఈ పన్నెండేళ్ల నుంచీ ఎదురుచూస్తే ఈనాటికి మా వాడికి అవకాశం చిక్కింది. భార్యతో, కొడుకుతో భారతానికి బయల్దేరాడు.

వాడు వస్తున్నాడన్నది మొదలు నా హడావుడి. ఈ పాతకొంపలో వాళ్ళేం అసౌకర్యాలు పడాల్సి వస్తుందో. పెరట్లో మొక్కా మోడూ పీకించేసి శుభ్రంగా చదును చేయించాను. నూతి చుట్టూతా గచ్చు సెప్టిక్ లెట్రిన్, బాత్‌రూమ్ కట్టించాను. డన్‌లప్ పరుపు తెప్పించి పెద్ద మంచంమీద వేయించాను. ఇహ గోడలకి సున్నాలు వేయించి గడపలకి రంగులు పూయించి... ఆ పనులు మా ఆవిడే చూసుకుంది.

ఆవిడ హడావుడికికూడా తక్కువేం లేదు. మినపసున్ని విసిరించింది. చక్కిలాలు చుట్టింది. అప్పడాలు వడియాలు పెట్టింది. ఇంట పెళ్ళి జరుగుతుందన్న సంబరంగా పనులన్నీ చేస్తుంటే నాకు నవ్వొచ్చింది.

"పట్నమని నెల్లాళ్ళుండి వెళ్ళిపోయే అబ్బాయిగారి కోసం అంత డబ్బెందుకండీ పంతులుగారూ ఖర్చు చేస్తారు?" అన్నారు ఇరుగు పొరుగులు.

ఎన్నాళ్ళుంటే ఏం! కొడుకు కోసం కాకపోతే మరెందుకు నా ఆస్తిపాస్తులు? రోజులు ఇట్టే తిరిగొచ్చాయి. అనుకున్న తారీఖుకి అబ్బాయి కుటుంబంతో వచ్చి దిగాడు.

అన్నేళ్ళ తరవాత వాణ్ణి చూస్తే నా కళ్ళు చెమ్మగిల్లాయి. పుత్ర గాత్ర పరిష్వంగ సుఖం అనుభవిస్తూ మౌనంగా కన్నీరు కార్చేను. ఇహ మునలావిడ. కోడలికి హారతిచ్చి తనకంటె ఎత్తుగా బలంగా ఉన్న మనవణ్ణి చంకనేసుకుంది.

కోడలు రీతూ భుజాల దాకా కత్తిరించిన జుట్టు మామిడిచిగురు రంగు జరీచీర- పావలా కానంత బొట్టు. పెదాలకి రంగు. చేతులనిండా మట్టిగాజలూ- బోసమెడా- ఎత్తుమడమల చెప్పులతో ఎర్రగా- అందంగా- బొద్దుగా- ఎత్తుగా తూర్పు పడమరల కలయికలాగా అనిపించింది నాకు చూడగానే. యాస తెలుగు మాట్లాడుతోంది.

"మా మమ్మీ టెల్లు. మా డాడీ మాత్రం గుజరా




టీ''అంది.

అబ్బో! అయితే నా కోడలు గాంధీగారింటి ఆడబడుచు. ఎంత అదృష్టం! మురిసిపోయాను. అబ్బాయికి మాత్రం క్షణం తీరిక లేదు. వచ్చిన మర్నాటినుంచీ వివిధ విశ్వవిద్యాలయాలనుంచి వచ్చిన ఆహ్వానాలని పుచ్చుకుని లెక్చరివ్వడమే పని మీటింగుల కెళ్ళి. అత్తా కోడళ్ళ బులిపెం చూడాలేకాని. వర్ణించలేం."నాకు ఇండియన్ వెజిటేరియన్. తెల్గు వంటలు చాలా ఇష్టం. -అత్తయ్యా

మా ఆవిడ మురిసిపోయింది. గుత్తివంకాయ కూర. కొబ్బరికాయ పెరుగుపచ్చడి. సాంబారు. పెరుగ్గారెలు. రకరకాల వంటలన్నీ వండింది. తన జరీ చీరలు. పట్టుచీరలు అన్నీ తీసి కోడలికి చూపింది. ఆ అమ్మాయి ఆ పాతకాలపు పట్టుచీరలే క్షణాని కొకటి తీసి కట్టి అద్దంలో చూసుకుంటూ ఆనందపడిపోయింది. ఎక్కడ నుంచో తెగ జారెడు సవరం తీసి కోడలికి జడ అల్లి మల్లిమొగ్గలు కుట్టింది మా ఆవిడ. రీతా నిలువుటద్దం ముందు నిలబడి వెనకో అద్దం పెట్టుకుని పూలజడ సొగసులు ముందు అద్దంలో ప్రతిబింబిస్తూంటే చూసుకుంది. అత్తా కోడళ్ళ సంబరాలు, నవ్వులు చెప్పడం నా వల్ల కాదు.

ఇహ నా సంగతి. ఈ పదిహేను రోజుల్నుంచీ నా మనవడే నాకు లోకం అయిపోయాడు. వాడికి మా పూర్వీకులందరి సంగతులూ చెప్పాను. మా ఊరి గొప్పదనం వర్ణించాను. ఊరంతా తిప్పి కొబ్బరితోటలు. మామిడితోపులు. పిల్లకాలవలు చూపించాను.

ఇదిగో. ఈ రోజులాగే ప్రతిరోజూ ఉదయం స్నానం చెయ్యడానికి నేను కాలవకి వెళ్ళేటప్పుడు వాడూ నా వెంట వస్తున్నాడు కదా! ఆ సమయంలో వాడికి భాగవతం అంతా బోధిస్తున్నాను. కృష్ణలీలలు. కాళీయమర్దనం. పూతన సంహారణం. గోపెమ్మ లింట దూరి పాలు పెరుగులు దొంగిలించడం. గోపికా వస్త్రాపహరణం, సత్యభామ కథ ఒక వరసక్రమం. లేకుండా చెప్పడం మొదలు పెట్టాను. శ్రద్ధగానే ఆలకిస్తున్నాడు. అయితే మధ్య మధ్య ఇలా ఉదాహరణలు చెప్పంటేనే నాకు మతి పోతోంది.

"నీకు ఎన్ని సంగతులు తెలుసున్రా తాతా! అక్కడి పిల్లలంతా రామాయణ. భారత.భాగవతాలు చదువుతారా..." ఆశ్చర్యంగా అడిగాను.

"కాదు తాతా! డాడీ చెప్తాడు. పాట్రియార్కల్ సొసయిటీ కదా! డాడీ ఏ దేశంవాడో ఆ దేశం హిస్టరీ నేను తెలుసుకోవాలిగా."

అబ్బో! అబ్బో! ఎంతలేసి మాటలు చెప్తున్నాడో నా మనవడు. ఎన్నెన్ని విద్యలు నేర్చుకున్నాడు! డాన్సు చేస్తాడట. పాటలు పాడతాడట. అదేదో కరాటే వచ్చునట. టేబిల్ టెన్నిసు ఆడతాడట. ఇంకా బోలెడు సైన్సు తెలుసు. బోలెడు పురాణాలు తెలుసు. గర్వంగా తాతకేసి చూస్తుంటే. కిష్టిగాడు గొడ్లని మళ్ళిస్తూ కనిపించాడు. కండలు తిరిగిన ఒంటిమీద చొక్కాగుడ్డయినా లేకుండా బారుకర్ర భుజాలమీద అడ్డంగా నిలిపి 'ఏహె హా ..వవవ' అని ఎద్దుల్ని తోలుతున్నాడు. నాకో చిలిపి కోరిక కలిగింది- కిష్టిగాణ్ణి పిలిచి మా చైతన్యని పరిచయం చేసి వీడి విద్యలన్నీ వర్ణించి చెప్పి వాణ్ణి ఉడికించి ఏడిపించాలనీ.

"ఒరేయ్! అడ్డగాడిదా!" పిలిచాను.

"ఆయ్" అంటూ మావైపు నడిచాడు వాడు. ఈలోగా మా చైతన్య సందేహం. "అడ్డగాడిదా అంటే ఏమిటి టాటా అహ!తాతా?"

చైతన్య తెలుగు మాట్లాడుతున్నాడు. కాని, ఉచ్ఛారణ వేరుగా ఉంది. ఠ ఢ్స గానూ తట్సగానూ పల్కుతున్నాడు. కాని, ప్రతీ తెలుగు మాటకీ ఇంగ్లీషు అర్థాలు అడిగి నాకు ప్రాణంమీదికి తెస్తున్నాడు. అడ్డగాడిద అంటే ఏం అర్థం చెప్పాలీ.

"హారిజాంటల్ డాంకీ" అన్నాను గబుక్కున.

"వ్వాట్స్?" చైతన్య కళ్ళలో బోలెడంత వింత.

"అంటే అదొక ముద్దు పేరురా తాతా!" వీడికి తెలుగు నుడికారపు సొంపుకూడా నెమ్మదిమీద అలవాటు చెయ్యాలి. ఇండియాలో ఉండిపోతా ను'అంటున్నాడుగా. వీణ్ణిక్కడ దిగవిడిచి వాళ్ళిద్దర్నీ పొమ్మంటే సరి. మనసులో అనుకుంటూ ఉండగా కిష్టిగాడు సమీపించాడు- "ఏటండీ మేస్టారూ"అంటూ.

"మా చైతన్యని చూ సేవురా?"

"చూ సేనండి." కిష్టిగాడి కళ్ళు చైతన్య హిప్పీ జుట్టుమీదా- జీన్సుమీదా- వాడి బూట్లమీదాను. అసలు ఊళ్ళో అందరూ చైతన్యనే ఎగబడి చూస్తున్నారు. ప్రతి ఉదయం కాలువలో దిగి మంత్రాలు చదువుతూ అర్ఘ్యం ఇచ్చుకుంటూ నేను స్నానం చేసినంత సేపూ చైతన్య గట్టుమీదే నిలబడి ఉంటున్నాడు, నీటిమీద జారుకుంటూ వచ్చిపోయే పడవల్ని చూస్తూ. అప్పుడు అందరి కళ్ళూ వాడిమీదే.

## చేతులు కలిపిన వేళ

"పెళ్ళి సమయంలో భార్యాభర్తలిద్దరూ చేతులు కలుపుతారు. ఎందుకో తెలుసా?" అడిగాడు వరుణు అరుణ్‌ని.

"ఏమో అది మాత్రం తేలీదు కానీ-పోరాటంలోకి దిగే ముందు బాక్సర్లు ఒకరి చేతులు ఒకరు కలుపుతారు" చెప్పాడు అరుణ్.

-తురాయి మురళీధర్

"ఎందుకండి మేస్టారూ పిలిచారూ."

"చూడరా! మాచైతన్యకి ఎన్ని విద్యలో వచ్చు." బులిపించేను కిష్టిగాణ్ణి.

"కరాటే...కుంగ్ఫూ...పియానో...డాన్సింగ్..."తన విద్యల లిస్టు తనే ఏకరువు పెట్టేడు చైతన్య.

కిష్టిగాడు కొంచెం సేపు మాటాడలేదు. నెమ్మదిగా అన్నాడు-

"నాకు 'గజీత'ఒచ్చు."

"గజీత అంటే..."

"అంటే ఎలిఫెంట్ స్విమ్మింగ్... 'వెంటనే అనువదించి చెప్పాను.

"ఓ! నేను స్విమ్మింగ్ జూనియర్స్ ఫస్ట్" గర్వంగా ముక్కు నలిపాడు చైతన్య.

"బడుద్ధాయీ! బుద్ధిగా చదువుకుంటే నువ్వూ అమెరికా వెళ్ళి అన్నీ నేర్చుకునేవాడివిగా! చైతన్య కూడా నీ వయసువాడే! వాడిని చూడు- ఎన్నెన్ని విద్యలొస్తాయో! నువ్వో మరి! శుద్ధమొద్దువి."ఇంకా ఉడికించాను కిష్టిగాణ్ణి. వాడికి పౌరుషం వచ్చేసింది. మొహం ఎర్రబారిపోయింది.

"ఊరుకోండి మేస్టారూ. మనవడు కదా అని గొప్పలు చెప్పేస్తున్నారు. కబడ్డీ- చెడుగుడు- బిళ్ళంగోడు... అదిగో. ఆ తాటిచెట్టు చూడండి. మీరు మూ డొందలు అంకెలు చదివేలోగా నేను ఎక్కి చిటారుమొవ్వ అందుకుని దిగుతాను." ఛాలెంజ్ చేసేడు వాడు కూడా. చైతన్య నోరు విప్పే ప్రయత్నం చేస్తుంటే కిష్టిగాడు కర్రక్కడ పడేసి పరుగు పరుగున తాటిచెట్టు సమీపించి కింద పడి ఉన్న తడప ఒకటి అందుకుని కాళ్ళకి బంధాలు కట్టుకుని శరవేగంతో చెట్టుమీదికి ఎగబాకి మొవ్వ అందుకునీ దిగాడు.

నేను, చైతన్య గుడ్లప్పగించి చూస్తూ ఉండిపోయాం. కొన్ని లిప్తల తరవాత చైతన్య నోరు మెదిపాడు.

"కిష్టిగాడూ! నేను నీకు కరాటే చెప్తాను. నువ్వు నాకు చెట్టు క్లాయింబింగ్ చెప్తావా."

"ఓయస్సూ!" కిష్టిగాడు నేలమీది కర్ర అందుకుని మళ్ళీ భుజాలమీద పెట్టుకున్నాడు.

"అయితే నువ్వూ, నేనూ ఫ్రెండ్స్."

"ఓయస్సూ."

ఇద్దరూ చేతులు కలుపుకున్నారు. కౌగలించుకున్నారు. గలగలా నవ్వారు. నా కళ్ళు మళ్ళీ వర్షించాయి- ఆనందాశ్రువుల్ని. వాటి కదే పని. ఎడద ఏ రవంత కదిలినా అవి చెమర్చక మానవు. ముగ్గురం కాలవకేసి నడిచాం.

"కరాటే డిష్షుం డిష్షుం..."కేరింతలు కొట్టాడు కిష్టిగాడు.

"బండవెధవా! చదువు నేర్చుకో చైతన్య దగ్గర. కరాటే ఎందుకూ?"



"మీరే కదండీ నా చదువుకి పుణ్యం కట్టుకున్నా రూ." ఎగబడ్డాడు కిష్టిగాడు నా మీదికి.

"ఏమైంది నీ చదువు?' చైతన్య డౌట్."

"భూమి గోళాకారములో ఉండును." గాలిలో నున్నా చుట్టి కినుక్కుమన్నాడు వాడు. నేనూ చైతన్యా నవ్వాం.

"అల్లరి చే సి చెట్లెక్కి- కోతికొమ్మచ్చులాడి- కాలవలలో ఈది- బడి మానేస్తుంటే నేనే వాళ్ళ నాన్నకి సలహా ఇచ్చాను. చదువు మానిపించి గొడ్లు కాపించు వెధవ చేత అని...ముద్దుగా కిష్టిగాడి వీపు మీద ఓ దెబ్బ వేశాను:

"కిష్టిగాడు అల్లరి చే సేవాడా తాతా?"

"అబ్బో! అంతా ఇంతా అల్లరా! వీడి చిన్నప్పు డు వీళ్ళు మనింటి ఎదురుగానే ఉండేవారు. వీడు రెండుమూ డేళ్ళవాడు. జబర్ద స్తగా ఇంట్లో జొరబ డి...మడీలేదు మైలా లేదు. అన్ని వస్తువుళూ లాగే సేవాడు. ఓసారేమయిందంటే..."

పది పన్నెండేళ్ళ వెనక్కి పోయింది నా మనసు. 'అమెరికా అమ్మాయిని పెళ్ళి చేసుకుని కొడుకుని కన్నాను నాన్నా' అని అబ్బాయి దగ్గరనుంచి ఉత్తరం రాగానే, కులం గోత్రం భ్రష్టం చే సేడని వాడిమీద కోపం వచ్చింది మొదట. రాను రాను మనవణ్ణి బొజ్జమీద బజ్జోపెట్టుకుని పందిరి మంచం మీద పడుకుని భాగవతంలో పద్యాలు మననం చేసుకోవాలనే కోరిక ప్రబలం కాసాగింది. అందునా రిటైర్ అయి స్వగ్రామం చేరుకున్న కొత్త రోజులు. పనీ లేక, తీరుబడీ లేక సతమత మవుతు న్న రోజు లవి. అప్పుడు ఎదురింటి పెద్దకాపు మనవడు కిష్టిగాడు దొరికేడు మాముసలిజంటకి ఎడారిలో ఒయా సిస్సులాగా. మా నిశ్శబ్ద జీవి తంలో వాడు సందడి తెచ్చాడు. మామనస్సులో పొంగి పొరలుతున్న ప్రేమకి వాడు ఆలంబన అయ్యాడు. చాక్లెట్లు, బి స్కెట్లు పెట్టి వాణ్ణి మచ్చిక చేసుకున్నాం. వాడిలేత నోటికి చేత వెన్నముద్ద చెంగల్వపూదండ' లాంటి బుజ్జి బుజ్జి పద్యాలు అందిస్తూ గడపడం అలవాటు చేసుకున్నాం.

"తాతా థింక్ చేస్తున్నావే. కిష్టిగాడి అల్లరి చెప్పు." చైతన్య పలకరింపుతో ఈలోకంలో కి వచ్చి పడ్డాను.

"వాడి అల్లరి చెప్పతరమా! ఓసారేమ యిందంటే..."

నవ్వాను. "వీడు రెండేళ్ళవాడు. వీళ్ళ తాత వీణ్ణి చంకనేసుకొని గుడి కొచ్చాడు. వీడేం చేశాడో తెలుసా? అందరూ పూజారిచ్చిన తీర్థప్రసాదాలు కళ్ళకద్దుకుని నోట్లో వేసుకుంటుంటే వీడేమో పళ్ళెం లో చిల్లరడబ్బులు ఓ గుప్పెడయితే అంకించు కుని నోట్లో పోసుకున్నాడు. నోరు తెరవడు. "బా బోయ్. నాణేలు గొంతుక అడ్డుతాయేఁ'నని వీళ్ళ తాత గోల. నెమ్మదిగా బుజ్జగించి బెదిరించి నోరు తెరిపి స్తే ఏముందక్కడ."

"ఏముంది తాతా! మట్టి తిన్న క్రిష్ణుడి నోట్లో లాగా ఫోర్టీన్ వర్ల్డ్స్ కనిపించాయా?"

"అబ్బే! వీడి కంత దైవాంశ ఎక్కడిది! ఆ నోట్లో ఏం కనిపించలేదు. మా కంగారు మరీ ఎక్కువ యింది. పొట్ట ఆపరేషన్ చెయ్యాలేమో- 'కుయ్యో మొర్రో' అని మేం ఏడుస్తుంటే వీడు తుంటరినవ్వు నవ్వుతూ వాళ్ళ తాత జేబులోనుంచి చిల్లర తీశా డు. అంటే మేం కంగారు పడేటప్పుడు వీడు చప్పుడు కాకుండా డబ్బులు నోట్లోనుంచి తీ సి తాత జేబులో వే సేడన్న మట.

"ఓహ్! సూపర్బ్, క్లెవర్!" కిష్టిగాడి చెయ్యి గట్టిగా నొక్కుతూ నవ్వుతూ ఊగిపోయాడు చైతన్య.

"ఇంకోసారి! వీడికి మూ డేళ్ళప్పుడు- ఆ రోజు కృష్ణాష్టమి. జగన్నాటకసూత్రధారి పుట్టిన రోజు. మీ నాయనమ్మ ఇల్లు కడిగి ముగ్గులు పెట్టింది. చిన్నికృష్ణుడి బుల్లిపాదాలు వీధి గుమ్మంలోనించి దేవుడి గదిలోదాకా సున్నంతో అద్దింది. చిన్ని ఊయలలో కృష్ణుడి బొమ్మ పెట్టి, పాలు, పెరుగు, వెన్నలతోబాటు బోలెడన్ని వంటకాలు చే సి అక్కడ పెట్టింది. నేను పూజలో కూర్చున్నాను. భక్తిపారవశ్యంతో శతనామావళి చదివి నైవేద్యం పెడదామని చూతునుకదా. పాలు, పెరుగు, వెన్న అన్నీ చిందర వందర చే సే సి, పరమాన్నం జుర్రుతూ పకపకా నవ్వాడు కిష్టిగాడు."

"హి హి హి!"కిష్టిగాడు నవ్వాడు.

"హహహ"చైతన్య ఆర్భాటాలు పోయాడు.

"అప్పుడేం చే సేరు తాతా! చిన్ని క్రిష్ణుడే వీడిలాగా వచ్చాడనుకున్నారా..." చైతన్యకి వేళాకో 'ళంగా ఉంది.

"ఆఁ! వీడి మొహం వాళ్ళ తాతవాణ్ణి చితకబా దుతుంటే నేనే జాలిపడి అడ్డుకున్నాను."

"అదిసరే! నాలుగేళ్ళ కింద ఏం చే సేడూ. అంట్లు తోమే సుబ్బి కూతురు లచ్చి తో ఆటలా డుతూ బడికి వెళ్ళడం మానేశాడు. ఆడపిల్లలతో ఆడకూడదురా అంటే 'ఏం! ఎందు కాడకూడదూ. నా ఇష్టం. కావాలంటే నేను దాన్ని పెళ్ళాడేస్తా 'నంటూ దాని చెయ్యి పట్టుకుని బరబరా లాక్కెళ్ళి మామిడిచెట్టు కింద కూర్చోబెట్టి అచ్చింతాయనమః బుచ్చిణతాయనమః అంటూ తనే మంత్రాలు చదివే సి దాని మెళ్ళో తాడు ముడే సే సేడు." గుడ్లు మిటకరించాను. అంతకు మించి వాడి అల్లరికి పరాకాష్ఠ ఏముందన్నట్లుగా.

కిష్టిగాడు పగలబడి నవ్వుతున్నాడు. వాడి నవ్వులో నవ్వు కలిపాడు చైతన్య.

"లైక్ లార్డ్ క్రిష్ణా స్టెలింగ్ అవే రుకిమిణీ ...హాయితే...హహహకిష్టిగాడూ...నువ్వు ఈ ఊరి క్రిష్ణమ్మవా...హహహ. ఫెంటా స్టిక్..."

నవ్వుతూ ముగ్గురం కాలవ గట్టెక్కాం. ఉత్త రీయం చైతన్య చేతి కిచ్చి కాలవలో దిగుదామని కాలవకే సి చూశారు.

"అరె! ఏమిటది! నిండు గర్భిణీలా బరువుగా నదిమీద పాకుతున్న నావ. పడవ అంచున పరు గులు పెడుతున్న కుర్రా డెవరో హఠాత్తుగా కాల వలో పడ్డాడు. జనం అంతా అటువైపు జరిగి నదిలోకి చూస్తున్నారు. పడవ ఒరుగుతోంది. సరంగు గోల పెడుతున్నాడు. ఒంగి చూస్తున్నారే కాని, ఎవరూ నదిలోకి దూకడం లేదు. సరంగు దూకుదామంటే పడవ కంట్రోలు తప్పి మొత్తం మునిగిపోతుందేమోనని భయం కాబోలు. గట్టుమీ దున్న వాళ్ళకే సి చేయి ఊపుతూ, మరో చేత్తో గెడ నీటిలోకి గుచ్చుతున్నాడు. కేకలు పెడుతున్నా డు. నేను నివ్వెరపోయి నిలబడ్డాను.

కిష్టిగాడు నవ్వు ఆపాడు. క్షణంలో పరి స్థితి అర్థం చేసుకున్నాడు. మరుక్షణంలో మెరుపులా మెరి సి వంతెనమీదికి పరుగెత్తాడు. మూ డో స్తంభం దగ్గర్నుంచి ధభేల్మ నదిలో దూకాడు. బుడుంగున అట్టడుకంటా మునిగాడు. నీటివాలు అటే ఉంది. కుర్రాడు అటే కొట్టుకునిపోతూ ఉంటా డు. కిష్టిగాడు గాలించి కుర్రాణ్ణి పైకి తెస్తాడని ఆశతో కొట్టుకుంటున్న గుండెతో క్షణం ఎదురు చూశాను. వాడి జాడెక్కడా నీటిమీద కానరాకపో యేసరికి నా గుండె వేగంగా కొట్టుకోసాగింది.

కాని...అదిగో...హమ్మయ్య! కిష్టిగాడు ఆ బుడత ణ్ణి కుడిచేత్తో చంకలో బిగించి ఎడంచేత్తో బారలు వేస్తూ నిలువీత ఈదుకుంటూ సమీపిస్తున్నాడు; సమీపించాడు. కుర్రాణ్ణి ఒడ్డుమీద పడేశాడు. జనం మూ గారు.

"పొట్ట నొక్కండి. పొట్ట నొక్కండి. ఫర్వాలేదు. బతికే ఉన్నాడు. నీళ్ళు మింగే సేడు." జనం కేకలు వినిపించాయి.

వాడి కళ్ళలో అద్భుతం చూస్తున్న భావన.

"తాతా, నువ్వు చెప్పిన ఆ క్రిష్ణుడు-కొండ ఎత్తినవాడు ఫిక్షియ స్. ఈ మన ఊరి క్రిష్ణు డు రియల్...ఈ టైప్ క్రిష్ణుడులు ఊరికి ఒక్కడ యినా ఉండాలి కదూ తాతా?"

నిజమే కదూ! ★

